



విజయకోట వీరుడు

జెమినీ చిత్రం



ఈ పుస్తకము వెల 10 నయా పైసలు.

ఛాయాదర్శకత్వం ... పి. ఎల్లప్ప

ఫోటోగ్రఫీ ... యన్. బాలకృష్ణన్

సహాయం ... సి. బి. యస్. మణి, పాండు

స్టిల్స్ ... ఆర్. సోము

లైటింగ్ ... యమ్. కే. కణ్ణన్

స్పెషల్ ఎఫెక్ట్స్ ... తంబు

శబ్దదర్శకత్వం ... సి. ఇ. బిగ్స్

రికార్డిష్టు ... ఎస్. సి. గాంధి

సహాయం .. జి. సుందరరామన్, యన్. రఘునాథ్

రికార్డింగ్ యంత్రం ... ఆర్. సి. ఎ.

కూర్పు ... యన్. ఆర్. కృష్ణస్వామి

సహాయం ... ఆర్. కె. రామచంద్రన్,
యస్. జయరామన్, జి. రంగరాజు,
ఎ. పరమశివన్

ప్రోసెసింగ్ ... జెమినీ స్టూడియోస్ (లేబరేటరీ)

సూపర్‌విజన్ ... కే. వి. రామన్

సహాయం ... ఆర్. రంగస్వామి, వి. సేతురామన్

స్టూడియో ... జెమినీ

అసోసియేట్ డైరెక్టర్ ... చంద్రు

అసిస్టెంటు డైరెక్టర్ ... కిట్టప్ప

కంటిన్యూటీ ... టి. డి. కుమరవేల్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ... యమ్. ఎ. పార్థసారథి

అసోసియేట్ ప్రొడ్యూసర్ ... ఎ. కే. శేఖర్

నిర్మాత - డైరక్టర్

ఎస్. ఎస్. వాసన్

నటీనటులు

★

జెమినీ గణేశన్	....	సుందరలింగం
వైజయంతిమాల	....	మందాకిని
పద్మిని	....	పద్మ
టి. కె. షణ్ముగం	....	రామయ్య మంత్రి
కన్నాంబ	....	రామయ్య భార్య
వీరప్ప	....	సేనాధిపతి (దుర్జయుడు)
టి. కే. రామచంద్రన్	....	కొత్వాల్
ఎస్. వి. సుబ్బయ్య	....	గురువులు
ఎమ్. ఎస్. సుందరీబాయి	....	రత్నమ్మ
విజయకుమారి	....	గౌరి
మీనాక్షి	....	మహారాణి
మాష్టర్ మురళి	....	యువరాజు
ఆర్. బాలసుబ్రహ్మణ్యం	....	రత్నాలదీవి రాజు
డి. బాలసుబ్రహ్మణ్యం	....	మహారాజు
తంగవేలు	....	వీరయ్య
ముత్తులక్ష్మి	....	వీరయ్య భార్య

★

విజయకోట వీరుడు

కథాసంగ్రహము

విజయకోట నేలుతూన్న విక్రమసింహభూపతికి మొదటి భార్యవల్ల సంతానం ఒక కొడుకూ, కూతురు. మహారాణి మరణిస్తుంది. రాజు రెండవ వివాహం చేసుకుంటాడు. చిన్నమహారాణి అన్న దుర్జయుడు. అతను సేనాధిపతిగా ఉంటాడు. రాజు తనకు కుడిభుజమైన దివాన్ రామయ్య సహాయంతో రాజ్యం పాలిస్తూ, తన పిల్లల్ని కంటికి రెప్పగా కాపాడుకుంటూ ఉంటాడు. దుర్జయునికి పేరాశ హెచ్చుతుంది. రాజ్యం అపహరించి, తానే రాజ్యాధికారం చేపట్టాలని తలచి, పసిపిల్లాడైన యువరాజును హతమార్చాలని కుట్ర పన్నుతాడు. మొదట మహారాజును చంపేసి, పిల్లలున్న అంతఃపురానికి నిప్పంటిస్తాడు, కాని రామయ్య పిల్లలిద్దర్నీ నిప్పునుండి కాపాడి తప్పించుకొని తనభార్య శివకామిని, తనపిల్లలు సుందర్, గౌరీలతో ఓడరేవుకి రమ్మనిచెప్పి, తాను అక్కడ కాచుకుంటాడు. కాని తన భార్యాపిల్లలు వచ్చేలోగా శత్రువులు వెంట తరమడంచేత, రాజుబిడ్డలతో తాను తప్పించుకుపోతాడు. ఇంతలో శివకామి పిల్లలతో వచ్చి భర్తని వెతుకుతూ శత్రువుల్ని చూస్తుంది. పిల్లలతో తానుకూడ తప్పించుకుందామని పిల్లల్ని పడవలో కూర్చొబెట్టి, తప్పించుకొనేలోగా శత్రువులు చుట్టుముడతారు. పడవ తాడు చేజారిపోతుంది. పసిపిల్లలు అమ్మా, అమ్మా అని ఏడుస్తూ, ఆ ప్రవాహంలో కొట్టుకుపోతారు. శివకామిని, దుర్జయుడు నట్టనడిసముద్రాన చెరసాలలో బంధించి, రామయ్యకోసం, రాజుబిడ్డలకోసం భటుల్ని వెతకమని పంపి, నిరాఘాటంగా తనచెల్లెల్ని సింహాసనంమీద కూర్చొబెట్టి తాను రాజ్యపరిపాలన చేస్తూ ఉంటాడు. రామయ్య రాజపుత్రుణ్ణి, పుత్రికను తీసుకొని అరణ్యంలో నివసిస్తూ, పెంచి పెద్దవాళ్లని చేస్తాడు. నీటిలో కొట్టుకుపోయిన గౌరీ సుందరుల్ని ఒక ఓడ అధికార్లు కాపాడి పెద్దవాళ్లని చేస్తారు.

ఒకనాడు గాలివానలో నీటిలో మునిగిపోడానికి సిద్ధంగాఉన్న పెద్ద ఓడని సుందర్ కాపాడి, 16 వేల వరహాలు బహుమతిపొంది, తనచెల్లెలికి పెండ్లిచేస్తానని చెప్పి, విజయకోట రాజ్యంలో దిగుతాడు. పెళ్లికి అన్ని ఏర్పాట్లూ చేస్తాడు. కాని, గౌరి దుర్మార్గుడైన


దుర్జయుని చేతిలో చిక్కుకొని మరణిస్తుంది. సుందర్ దుర్జయునిమీద కత్తి దూస్తాడు. దుర్జయుడు సుందర్ బారినుండి తప్పించుకొని, సుందర్‌కి నడిసముద్రాన ద్వీపాంతరవాసశిక్ష విధిస్తాడు. సుందర్ని చెఱసాలకి తీసుకెళుతూ ఉంటే పిచ్చికేకలు పెడుతూన్న శివకామి సుందర్ని చూస్తుంది. సుందర్ శివకామిని చూసి పిచ్చిదని జాలి పడతాడు. శివకామి సుందర్ని కలుసుకుంటుంది. సుందర్ తన పూర్వచరిత్రంతా తెలుసుకుంటాడు. శివకామి తన తల్లి అని తెలుసుకొని బోరున ఏడుస్తాడు. శివకామి సుందర్‌తో నీ తండ్రి, రాజకుమారుడు, రాజకుమారితో ఎక్కడున్నారో అని వాళ్లసంగతి కూడ చెప్పి, మీ తండ్రివద్దకు పో అని చెప్పి చనిపోతుంది. విజయకోట దివాన్ రామయ్య తన తండ్రి అని తెలుసుకున్న సుందర్ అక్కణ్నుండి తప్పించుకు పారిపోయి, రత్నాలదీవికి చేరుకుంటాడు. అక్కడ రాజకుమార్తె మందాకిని సుందర్ని ప్రేమిస్తుంది. సుందర్ ఆమెకి విషయం అంతా చెప్పి, ఊరికి పోవాలని అంటాడు. కొంత ధనమిచ్చి, నెలలోగా రావలసిందని, రాకపోతే నేనేం చేస్తానో నాకే తెలీదని చెప్పి, మందాకిని సుందర్ని పంపిస్తుంది. వస్తూ దారిలో సుందర్ ఒక అమ్మాయిని దుష్టుల చేతిలోనుండి కాపాడుతాడు. ఆఖరికి ఆ అమ్మాయి విజయకోట రాజుపుత్రిక పద్మ అని తెలుసుకుంటాడు. ఆమెకోసం వెంటాడుతూన్న శత్రువుల బారినుండి ఆమెని రక్షిస్తాడు. పద్మ సుందర్ని ప్రేమిస్తుంది. దుర్జయుడు, రామయ్యా, రాజుగారి బిడ్డలూ బ్రతికే ఉన్నారని తెలుసుకుని, నాలుగుమూలలా భటుల్ని పంపుతాడు. వారు రామయ్యని పట్టుకొని, మెడకి తాడు కట్టి గుర్రంచేత లాగిస్తూ నడివీధులందు వెళుతూ ఉంటే, పద్మా సుందరులు చూస్తారు. ఇద్దరి కళ్లంటా నీళ్లు కారుతాయి. సుందర్ తన తండ్రిని విడిపించడానికని రత్నాలవ్యాపారి వేషంతో దుర్జయుని ఆస్థానంలో ప్రవేశించి, మెల్లగ అప్తుడౌతాడు. దుర్జయుడు, రామయ్యని రాజుగారు పిల్లలున్న స్థలాన్ని చెప్పమని నిర్బంధిస్తాడు. రామయ్య చెప్పడు. తెల్లవారేలోగా చెప్పకపోతే చంపేస్తానని చెప్తాడు. సుందర్ ఈ విషయాన్ని తెలుసుకొని, తండ్రిని రక్షించడానికి పన్నాగాలు పన్నుతాడు. మహారాణితో 4 కోట్ల రూపాయలు విలువగల సామాన్లు తన దీవినుండి వచ్చాయని, మీ రాజ్యంలో వ్యాపారం ఆరంభించపోతున్నానని, అందువల్ల నా ఇంటికి విందుకు రావలసిందని ఆహ్వానిస్తాడు. దానికి మహారాణి, దుర్జయుడు వస్తామని ఒప్పుకుంటారు. సుందర్ పద్మని నాట్యం ఆడాలని కోరతాడు. అదేసమయానికి సుందర్ విషయం తెలుసుకుందామని వచ్చిన మందాకిని చెలికత్తె సుందర్, పద్మలు ఒకచోట ఉండడం చూసి పోయి చెప్తుంది. మందాకిని తోకతొక్కిన త్రాచులాగ సుందర్

మీదకి ఎదురుతిరుగుతుంది. సుందర్ని కలుసుకుంటుంది. తీసుకెళ్లడానికి వచ్చేనని చెప్తుంది. పద్మ చూస్తుంది. సుందర్ మందాకినిని బ్రతిమాలుకుంటాడు. విందుకని, మహారాణి, దుర్జయులు వస్తారు. పద్మ నాట్యం చేస్తూంటే, మందాకిని పోటీకి దిగుతుంది.—సుందర్ ఆమెని బంధిస్తాడు. ఇక్కడ నాట్యం జరుగుతూ ఉంటే, తను వెళ్లి తన తండ్రిని విడిపించుకొస్తాడు. కాని బంధీ అయిన మందాకిని తప్పించుకొచ్చి, పద్మ, సుందర్, రామయ్య, యువరాజులను, దుర్జయునకు పట్టి ఇచ్చి, సుందర్నిమాత్రం తన కిచ్చెయ్యమని దుర్జయుని అడుగుతుంది.—దుర్జయుడు. నాజన్మ విరోధిని నీ కిస్తానా అని ఎదురుతిరుగుతాడు. సుందర్, రామయ్యలను, రాజుబిడ్డలను, పేల్చి చంపేస్తానని, నడి సముద్రాన ఉన్న చెరసాలకి తీసుకుపోతాడు. మందాకినికి పిచ్చికోపం వస్తుంది. తన సైన్యంతో దుర్జయుని వెంటదరుముతుంది.—

రాజకుమారుని, రాజకుమార్తెనూ, దివాను రామయ్యను పట్టుకున్నారని తెలుసుకొని ప్రజలు, కట్టకట్టుకు విరుచుకుపడతారు.

అయితే—

దుర్జయుడు, ఏమవుతాడు ?
వీళ్ల నలుగుర్నీ చంపుతాడా ?
ప్రజలంతా ఏంచేస్తారు ?
మందాకిని ఏంచేస్తుంది ?
మొదలగు విషయాలు మా వెండితెరపై చూచి ఆనందించుడు.



పాటలు

1. ఓడ పాట

ఏలో ఏలయ్యా
ఎనిమిది దిక్కులలో
ఎదురులేని ఈపడవ
తిరిగేను ఓడరేవులా
ఓలయ్యా ఓలయ్యా
ఏలైయా ఓలే యాలే
మామయ్యకి జరీపంచ తీసుకొని పోదాం
మరదలికి ఖరీదైన నగలెన్నో వేదాం
ఆరే రోజుల పయనమురా
ఊరే చేరుకొని ఏలుదామురా.

2. నేపథ్యగీతం

అమ్మా అమ్మా అమ్మా అని
వేయేళ్లు విలపించినా
కానలేవిక నీ తల్లిని కానలేవు
అమ్మను కనగలవా, నీవిక హాయిగా మనగలవా !
తొమ్మిదిమాసముల్ నినుమోసి, కనిపెంచి
ప్రేమతో లాలించి, రేబవల్ కాపాడే (అమ్మను)
ఏనాడూ ఎరుగని నీజనని
ఈ నాడు దొరికినదంతా
చేతులార పెను చీకటిలోన
సమాధిచేయుటకేనా
దుర్భరమగు మనో వేదనలో
తుదకు నిన్ను త్రోయుటకేనా ?
మున్నీరాయెను కన్నీరు - ఇక
మన్నాయెనుగా నీ ఆశ
రగిలించవోయి నీ హృదయాగ్నినే
పగసాధించి నీ ధర్మం నెరవేర్చుమా !

3. పడవలో డాన్సు పాట

లేలో మజా లేలో
బాత్‌పిర్ లౌట్‌కే - ఏదిన్ నహీ ఆయేగా - లేలో
హస్సిలో ఖాలో మౌజ్ ఉడాలో
అర్ మాన్‌నికాలో - ఖేలో ఖేలో ఓదిల్సే ఖేలో

4. బండిపాట

వీరయ్య : హే హే హే పో రాజా పో
గడ్డి బండి భారం మనము పోవుచోటు దూరం
పక్కపక్క చూడ బోకు పల్లమయితె ఘోరం
పో వేగమే పో వేగమే
కోరస్ : విజయమగును నేడే చూడు
మనకే విజయము
వీరయ్యభార్య : ఏయ్ బండివాడా
ఆదమరపు పనికిరాదు ఆటవిడుపుకాదే
దారితెలిసి తోలుమయ్యా
అలిగిందీ కాళిక తిరిగిందీ బాలిక
వీరయ్య : గోతికాడ నక్కవలె బాటకాచి ఇకిలించే
గోపురాన బొమ్మా - హై - విజయమగును.
పద్మ : కుంజరాలనెక్కియే కోటలేలినారమే
వంచకత్వ మహిమచే బండి తోలి సాగమే
రాజ్యమెందుకు భాగ్యమెందుకు
దాస్యమింక చెయ్యం.
రామయ్య : నీతికే పోరాడి నిలుచుంటాం మేము
విజయాన్నే సాధిస్తాం వెనుకంజవేయం
బాట కఠినమైనను భయము చెందబోము.

5. పడవ బానిసల పాట

హయ్యా ఏలయ్యా
పక్షులకు రెక్కలుండు
రెక్కలుంటే చిక్కవుగా
చిక్కుకుంటే పంజరాన
దుఃఖపడుట ఖాయమయ్యా
మనుషులకు
మనసుంది
మనసుంటే
మానముంది
మానం పోయి

మనిషి మహిని
బ్రదికి లాభమేమయ్యా.

6. పూజ పాట

ఓడోకా లోమా! పోగామోలాజాజీ రాకా కాయమాలో
మహాలో మహాలో - జాగోకాకాకో లా - యోగాకో లా ఆ ఆ
ఓమా - ఓ ఓమా - ఓ
సాంగారీదోన్ - జూలు మోగామ్ పో
జూలు మోగామ్ పో ఆ - గీతవాజాసాక్కారీదో !
పోంగా పోంగా కోంగా లాగా - కామాకామా - ఓ
మామారీదా జాంబా ఓ మాఓ
కూమా కూమా కారీగో
కూమా కూమా కారీగో.

7. మందాకిని పల్లకి పాట

పల్లకిలోన రాజకుమారి వెడలగనే
మల్లెల మొల్లల వాసన గుప్పుని వీచెనే - ఓ హోహో
బంగరుమేని బెడంగుల చాయలచూడరే
పద్మ పత్రముల పోలిన కన్నుల చూడరే - ఓ హోహో
రాజాధిరాజా ఆదిత్య తేజా జే జయా,
రాజకుమారి దేవి మందాకిని జే జయా.

8. వసంతనాట్యం – మందాకిని

రాజామణి - రోజావిరి - ఈ
రాజామణి ముద్దు రోజావిరి
నా ఆశల్ నెరవేర్చుమా
మహియందు ననుబోలే ఒక మానినియే లేదు
నీకే నా యౌవనం నీదే నా జీవనం
నా చెంతచేరి నిలుమా నామాట ఆగి వినుమా
మనసారగా మరియాదగా
వాలుగంటి నోయ్ వైజయంతి నోయ్
కనుతెరచి నన్ను కనుమా.
కోరస్: తప్పుకోనేలా న్యాయమా, ఓరాజా
దాటి దాటి నేడు నీవు - నన్నువీడి జారలేవు
కన్నులతో వలవేసి కట్టి పడేస్తా
గురినేపెడితే మీనుపడేను

కొసరి కొసరి కోరునే గూటిచిలక పలికినవేళ
గుండె బెదరు వదలదే ! నీ వెందెందూదాగిననూ నేనందే వస్తానులే
విడువనేలా ఆశపడిందే
కన్నులతో వలవేసి ముందునేను నడువగానే
వెనువెంట పరుగులిడి రావాలోయ్
జయ జయహో
ఆశలెన్నో ఊరగా అందరాని దేవత
మాయరాని మమతల : మకుటమే వేయగా
ప్రేమగీతం పాడుదాం!
కలసి మెలసి ఆడుదాం!
నెనరు మీర కూడుదాం
ప్రణయ భాష లాడుదాం

9. ''వీరమాత'' నాటకం

కోరస్ : విజయమే వేగమే విజయమే
వీరమూర్తులగుచు పోరీ
విజయమొంది వస్తాం
దళపతి : వీరఖడ్గమిదియే దీనికి
సాగిమ్రొక్కరండోయ్-! విజయమే !
ఇంటి కొక్కడు బిరానకదిలి-
దేశంకోసం నడుమ్ములుకడితే,! విజయ!!
వీరయ్య : పోర్ సలుపగ పొమ్మనీ-
పదపద మన్నారు లే.
చెయ్యి వణకెను - కాలు వణకెను
మేను వణకెను - వడవడమని -
ఊళ్లోనన్నడిగారంటే - నీ మగడు
ఊర్లోనేలేడని చెప్పు ! - ఏమన్నావ్ -
వీరయ్యభార్య : లోకాన పిరికితోను - నూరేళ్లు బతికేదెవరు !
పోరుకుపో మాలవేసి - నీవెంట వీరస్వర్గం పొందుతాను-
వీరయ్య : ఓహో అన్నా:—
ఎవరనుకున్నావ్ - ఈమగ సింగం
పోరుకు భయపడదే! ఇపుడు
భోజనమే వద్దే- సరి-
హారతితీసుకురా- నాకు
హారతి తీసుకురా ! ఆహా !

భార్య : పోరుకి పోయి జయించివస్తే
హారతి నేపడతా
ఊరికి కేవల మోడివస్తే
నీ మొగం చూడబోను ! ఇంట్లో
అడుగుపెట్ట నీను ! పోపో.

కోరస్ : విజయమే వేగమే విజయమే

వీరమాత : మంగళస్నానాలు - మరి నీ కంజనమే - ఇదియే
శూలమె చేపట్టుమా విజయమాలయిదే - చూడు
చిన్ని తిలకమిదే మాతంౖడి - ముద్దొసంగరారా
నిన్ననూ నన్ననూ కన్న - భూస్థలినే
అన్యుల పటాలం మూగెనురా
తల్లినేల నాకన్న మిన్నరా
దేశమున్ కావగా ఇక చనరా !

బాలుడు : విశ్వమే ఎత్తిరానీ - వీరులే మెచ్చురీతి
మాతృదేశాన్నికావ - ఉసురులే ఈయలేమా
తప్పను రణనీతి - పోరున వెనుజూపను
శూలమే ధరించి పొడుతునే శత్రులన్ !

కోరస్ : విజయమే ॥

వీరమాత : మనమే వసివాడిపోయె - రాడాయె మాతంౖడి
పగలే ముగిసేనే
నాసుతునిపోరునందు - ఎవరూ కాంచలేదో

ఒకడు : ఎంత వయసు అమ్మా !

వీరమాత : పాలవయసు బాలకుడయ్యా - పదివత్సరాల పరువం
సొంపారు సింహంపోలు రూపం

మరొకడు : పిన్నవయసుకాదా పోరున జడిసి పారిపోగా
వీపునపడ్డ గాయంతోనూ ఎందో వ్రాలి ఉండునమ్మా

వీరమాత : ఎంత పొగరురా మూర్ఖుడా - నాసుతుడు వెన్నుచూపించాడా
తల్లిని నాకే నాబిడ్డ - అవమానం కలిగించాడా
కొడుకు పిరికివాడే అయితే - ఒసగుమా నీ కరవాలం
చేరి రణసీమ - కాంచి ప్రియసుతుని-
గాయం వీపునకలదేని - పాలొసంగిన దోషానికి
ప్రాణాలే తీసుకుంటా.
పుత్రా పుత్రా పుత్రా పుత్రా.

దళపతి : ఎంతభాగ్యం - నీయది తల్లీ
కొదమ సింగాన్ని కన్నదానవు నీవా
బాలకుని శౌర్యం వర్ణింపగలనా
వీరాగ్రణిగ చెరలాడెనులే
జగమ్మంతా పొగడెనే అమ్మా- కాని....

వీరమాత : ఏవిటి—

దళపతి : శత్రుల ఏనుగ చేరివచ్చె నీ
పుత్రునిమీదకు శూలంతోను
తనవలె చేతులులేని జంతువును
మనుజుడు చంపుట తగదని - యెంచెనే
అయ్యో ఏనుగ ఈటె విసరగా
దానిని చంపి అమ్మా అనుచు అతడు వ్రీలెను !
బాలున్ కనుమా - బాలున్ కనుమా-
వీరమాతృ శిరోమణీ - బాలున్ కనుమా.

వీరమాత : చేతిని శూలం వీడగలేదే - చిన్నిబొట్టు కరగనేలేదే
కన్నుల నిండిన కాటుకతోను - కాలుడునిన్నే బలిగొనెనో
నినుబోల్ వీరసుతుల్ నాకు
ఇంకా లేరయిరే పుత్రా
తల్లినేల మన్నించుగాక
నాకానుకిదే - గ్రహియించుగాక
నా ప్రియసుతుని - కరుణించుగాక.

10. రామయ్య : కుమార్

కుమార్ : దీనులమయ్యా రాజారాం
కావవె సీతారాం, కావవె సీతారాం

రామయ్య : జయ జయ కరుణామూర్తీ రాం.

కుమార్ : జయ జయ రామ్ !
కావవే సీతారామ్
జయ జయ కరుణామూర్తీ రాం

11. పద్మ : వీధినాట్యం పాట

వయసు వొకడు అడిగెనే
వాట మొకడు చూచెనే

అరె ఏవూరు ఏదేశం
ఏడనించి ఈడ కొచ్చావ్
ఈ వూళ్లో ఎన్నినాళ్లు ఉంటావని ఇంకొకడు
అయ్యమ్మ మ్మ మ్మ మ్మా
ఎందరికేమి చెప్పెదనేను బదుల్ చెప్పెదనేను
ఇలా ఇందరు గుమిగూడితే
ఏగతి నాకు - అరెరే - ఏగతినాకు!
వేరే పనుల్లేనివారంతా కూడి
పేరాశతో నన్ను వెంటాడే వారే
తెరువంట పోతేను తప్పంట వీరికి
తిరిగి నే చూస్తేను తప్పంట వీరికి
నా పరువాన్నే పరికించి పళ్లే యికిలిస్తారే
పరువాన్నే పరికించి పళ్లికిలిస్తారే
ఈ బాధలేలో! భయాలేలా! ప్రయాసలేలా, ఇలా
ఇందరు గుమిగూడితే ఏగతినాకు అరెరే ఏగతినాకు.

12. కావడి పాట

కోరస్ : హరహరోం
వీరయ్య : తిరిగితిరిగి అలసినాను హరహరోం
మీదరిశనమే దొరకదాయె హరహరోం
వీరయ్యభార్య : సిపాయిలరుగో చిక్కాయె రాజా
వీరయ్య : చిన్నారిబాలా ఏదారి మనకి
పేరాశ నీకేలరా బిడ్డా
పరకాంత నీ తల్లిరా బిడ్డా
సన్న్యాసం పుచ్చుకోరా బిడ్డా
సామి విభూది యింద
శంకుతీసి ఊదితే సంకటాలు తీరునే
నేడే నిజంగాను నాసామి ఎదురుగా వస్తారే
రామయ్య : దేవా మొరలా వినవేలా తండ్రి
శివశివ శంభో పరమేశా
కంటిపాపయే కనబడదే - నే
కాచిన పెన్నిధి కాన్పడదే!
వీరయ్య : పక్కనే ఉంది నీబలమే - గురువు
పత్నియే కాపాడు బెదరకే మనసా

రామయ్య : నే ఎందు నిలుతును పరమేశా ఇక
ఎందుబోదును పరమేశా
వీరయ్య : అరాటమేలనే మనసా మనం ఇక్కడే ఉందాము భయమేల మనమా
జయ మౌను భయపడకు సామి.
కోరస్ : హరహరోం.

13. జిప్సీ డాన్స్ పాట : పద్మ & కోరస్

పద్మ : కన్పడి కలలోన హాయి కలిగించెనే - ఒక
అందాల వదనమ్ము, హసియించెనే
ఎపుడు కన్నార కాంతునో ఝుంతరిజుం
ఆహ - ఈ నాడే మోహించెనేమో డెందం
కోరస్ : ఝుంతరిజుం తిల్లాలి కడిలేలో
పద్మ : నే నాపదలోనుండగా కాపాడ వచ్చేనే
ఆశలే రగిలించి హృదయం హరించెనే
స్నేహానచేరి నాయెదలోనె తారి
ఆనందం ఆమోదం కల్గించి వెలిగించె
పలుమార్లు జాబిల్లి రగులున్ నా మీద
పగబూని పులిబోలె పడును నామీద
కన్నూ కన్నూ కలిసి ఒకటాయె నేడే
పన్నీటి జల్లేమో నాపైవర్షించె - అహ
ఈ నాడే మోహించెనేమో డెందం.

14. ఓడ పాట : పద్మ

వెన్నెలవై నెమ్మదిగా నాకోసం రావా
నిధివే నీవే కావా
వేరెవరు లేరుమరి విధి విలాసమాయె
నిధివే నీవేకావా (వెన్నెలవై)
అరాటాలేలనీ అండగ వచ్చాడే
అభయమే ఇచ్చాడే
ఆదరించే దీపికగా ఇతనెవరో నెలరేడే, వెన్నెలరేడే!
తెమ్మెరలా డోలికలా తేల్చియే వేశాడే
హృదయం దోచుకొన్నాడే (వెన్నెలవై)

15. నగలవ్యాపారి పల్లకి పాట

రత్నవ్యాపారి రాజేంద్రసింగు ఎవరయ్యా
ముత్యాల పల్లకిలో నున్న వారయ్యా
వాకిట నిలిచే యాచకులందరి చేతుల్లో
వజ్రవైడూర్యాలు వారపోస్తారు

మేలిమిబంగారు మేడలెన్నో కట్టినారయ్యా
ఏడుసముద్రాలు ఏలిన వారయ్యా !

16. పద్మ, మందాకిని పోటీ నృత్యం పాట

పద్మ : ఏదో ప్రేమయే ప్రతిమగా కాన్పడే
ఆహా ఇపుడే సుఖమాయె, ముదమాయె
కన్నూ కన్నూకలిసి సయ్యాటలాడునే
కడలిపోలె హృదయం పొంగారునే
తాళగలేనని చేరగ పిలిచె
లాలనగా నన్నేకోరితలచె (కన్నూకన్నూ)

మందాకిని : జిలిజిలిజిలియని నేనే -
జగాలె మరిగించుతానే
గలగలగలమని నోటా
గాజుల్ పాడే ముద్దుపాట
ఆడవే పాడుతా, పాడవే ఆడుతా -
జనములు మరుల్కొనగనె (జిలిజిలి)

పద్మ : నీటి వరదలనె అరికట్టనౌను
ప్రేమరాగమే అణచగలేమే
బీరమదేలా మాటలపోగా
ఆశలె పెంచెడి కలలు నీకేలా ?

మందాకిని : చాతుర్యమే చాటకే నా
గజ్జెలకే బదుల్ ఉండదే.
నడుమనే వచ్చి నీల్గకే
నడకలే చూడవే.

పద్మ : ఆట నెమలి అందముందే - ఇంత
ఆడంబరం ఎందుకే
పాడుకొనే గీతాలకే
ప్రాణాలుసోలి
పడగనెత్తి ఆటాడకే - నీ పడగనెత్తి ఆటాడకే

మందాకిని: ఇంకొకర్తె సరిగాంతువో నా
కింకొకర్తె సరిగాంతువో
ననుజయించ మరిసాధ్యమో పేదపిల్ల

పద్మ : బింకమేల చాలించవే - పెద
వాదమేల
ముందెవచ్చి నీ వాడవే.

విజయకోట వీరుడు

జెమినీ చిత్రం

కథ	...	జెమినీ కథా శాఖ
		కొత్తమంగళం సుబ్బు, కే. జే. మహాదేవన్, సి. శ్రీనివాసన్. కి. రా.
సినేరియో	...	కే. జె. మహాదేవన్
మాటలు, పాటలు	...	శ్రీ. శ్రీ.
సహాయం	...	యు. సరోజ
సంగీతము	...	ఈమని; సి. రామచంద్ర
నాట్యం	...	హీరాలాల్
కళాకల్పన	...	ఏ. కే. శేఖర్
కళాదర్శకత్వం	...	ఎమ్. ఎస్. జానకిరామ్
సెట్టింగ్స్	...	పి. ఆర్. ఎస్. స్వామి
సహాయకులు	...	పి. వి. నాగరాజన్, ఏ. రామానుజం, పి. వి. ఆర్. మూర్తి, జి. ఆరుముగం
బేక్‌గ్రౌండ్	...	ఎమ్. సహదేవన్, సి. ఎమ్. ఏ. పుష్పరాజ్, ఆర్. లోకనాథన్
శిల్పకళ	...	యెమ్. నటేశన్
అలంకరణ	...	సహదేవరావ్, ఎస్. తప్కిరే, పి. ఎమ్. వేలాయుధం, టి. పి. కృష్ణన్
రంగాలంకరణ	...	ఎన్. త్యాగరాజన్, ఎన్. జే. కన్నయ్య
సహాయకులు	...	ఎమ్. సంబంధమూర్తి, ఎమ్. ఆర్. రామానుజం
దుస్తులు	...	యమ్. జనార్ధనరావ్
సహాయం	...	ఏ. గోవిందన్
కత్తిసాము	...	యమ్. శ్యామ్‌సుందర్, వి.పి. బలరామ్
సహాయం	...	బసవప్ప